




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ కర్మ **తీరినవారే** సద్గురువు దగ్గరకు  వస్తారు.

❖ పరంపర ఉండేది **శిష్యులకే.**, గురువుకు పరంపర ఉండదు.

❖ అందరినీ గురువులుగా **భావించేవాణ్ణి.**, అందరూ **గురువుగా** భావిస్తారు

❖ గురువు **సదా** ఉంటాడు, గురువుకు మరణం లేదు.
ఎందుకంటే శిష్యుడు **రూపంలో** ఉండేది గురువే కాబట్టి.

❖ సద్గురు పాదాల వద్ద సకల దేవతలు **సూక్ష్మ** రూపాల్లో కొలువై ఉంటారు.,
కొద్ది మంది స్థూల రూపాల్లో **శిష్యులుగా** ప్రకటనమై ఉంటారు

❖ గురు శిష్యులలో ఏ ఒక్కరూ **సిన్సియర్** గా ఉన్నా చాలు.,
ఒకరి వల్ల మరొకరు **తరించిపోతారు.**

❖ ఎవరి **సన్నిధిలో** కల్లోలితమైన నీ మనసు అది, ఇది అని చెప్పలేని
**ప్రశాంతతను** పొందుతుందో, అతడే నీ **గురువు.**
వాడు తాగుబోతుగా కనబడ్డా సరే, పిచ్చివాడుగా **కనబడ్డా** సరే.

❖ గురు-శిష్య **భేదం** తొలగిపోవడమే -- సత్సంగం యొక్క అంతిమ **ప్రయోజనం.**
దేవ-జీవ భేదం తొలగిపోవడమే -- **దైవోపాసన** యొక్క అంతిమ ప్రయోజనం.